(12)

# సుడిగాలిలోని దీపం

రచన :
శ్రీమతి ఆర్. వసంత

ఆ రోజు మంగళవారం. ఉదయం 6 గంటలు కావస్తుంది. అలవాటుప్రకారం రాధ లేవాలని అనుకున్నది. కాని నిన్నటినుంచి జ్వరంగా వున్నందువలన, డాక్టరు యిచ్చిన మందులు తీసుకోబట్టి కొంతవరకు తగ్గింది. కాని నీరసం మాత్రం తగ్గలేదు. జ్వరం తగ్గడానికి నుదుటిమీద చల్లని గుడ్డను ఎవరో వుంచడం రాత్రి వూహగా మనసులో మెదలసాగింది.

ఇంతలో సీతాలు హార్లిక్స్ కలిపి గ్లాసులో తీసుకు వచ్చింది. రాధ మెల్లగా లేచి, మంచానికి ఆనుకొని కూర్చొని గ్లాసు తీసుకుంటూ 'సీతాలు! రాత్రి అంతా నాకు ఎవరో నా జ్వరం తగ్గడానికి మాత్రలు, పాలు యిచ్చారు. నిద్రమాత్ర యిచ్చినందువలన ఎవరో గుర్తు తెలియకుండా వుంది' అని హార్లిక్స్ త్రాగుతూ చెప్పింది.

సీతాలు 'అవునమ్మా! మీకు ఆరోగ్యం బాగులేదని తెలిసి, ఆఫీసువదలి, మీరు మామూలుమనిషి కావాలని రాత్రి అంతా టైంప్రకారం మాత్రనిచ్చి, గంట గంటకు మీ టెంపరేచరుచూస్తూ మీ మంచినికోరే అమృతమూర్తి ఎవరో కాదమ్మా గోపిబాబు' అని చెప్పసాగింది.

'ఎవరు గోపియా! గోపి నాకోసం కష్టపడ్డాడా! పాపం' అని రెండునిమిషాలు తర్వాత 'ఇప్పుడు గోపి ఎక్కడ వున్నాడు' అని ఆశ్చర్యంతో అన్నది రాధ.

'మీకు టెంపరేచర్ తగ్గగానే సంతోషపడ్డారు. మీకోసం రాత్రంతా మేల్కోడంవలన, 1 గంటక్రితం సోఫాలో పడుకొని నిద్రపోతున్నారమ్మ' అన్నది సీతాలు.

రాధ శక్తినంతా కూడదీసుకొని సీతాలు చెయ్యి అందించగా, సహాయంతో చేతులు పట్టుకొని నడచుకొని హాలులో వచ్చి చూచింది. ఒకమూలయందుండే సోఫాలో గోపి పడుకొని హాయిగా నిదురపోసాగాడు.

కల్లా కపటం తెలియకుండా నిర్మలమైన మనసుగల గోపినిచూచి రాధ మనసులో 'నీకు-నాకు పోయినజన్మలో ఎటువంటి బంధమో, యీజన్మలో యీవిధంగా వచ్చావా గోపి! నీవు ఎక్కడ వున్నను కలకాలం చల్లగా, సంతోషంగా వుండు' అని మనసులోనే దీవించసాగింది.

ప్రక్కకు తిరిగి 'సీతాలు! బాబు ఎంతటిదాకా నిదుర పోతేనూ లేపవద్దు. లేచినతర్వాత అతనికి ఏది కావాలంటేనూ, జాగ్రత్తగా చూడు. ఈరోజు ఆఫీసుకు రాకపోతేనూ ఫరవాలేదు. సెలవు వేస్తాను. నాకు వేడినీళ్లు పెట్టు, త్వరగా స్నానముచేసి ఆఫీసుకు వెళతాను' అంది.

రాధ తన నిత్య కార్యక్రమాలు అన్నీ పూర్తిచేసుకొని, 9-30 గంటలకు సోఫాలో కూర్చొని పేపర్లు చూడసాగింది. మరో 10 నిముషాలకు డ్రైవరు రహీంవచ్చి 'నమస్కారం అమ్మా' అని, రెండు సెకండ్లుతర్వాత రహీం 'మీరు నిన్న ఆరోగ్యం బాగులేదని తెలిసి, ఆఫీసులో అందరూ బాధపడ్డారమ్మా. మిమ్మల్ని చూడాలని వారు ఎంతో వుబలాటపడ్డారు. కాని ఆఫీసుటైం కావడం వలన, మీకు విశ్రాంతి కావాలని, మీదగ్గరకు రాలేకపోయారమ్మ. ఇప్పుడు మీకు ఆరోగ్యం ఎలాగ వుందమ్మ' అన్నాడు.

రాధ నీరసంగా గాలి పీలుస్తూ, 'ఫరవాలేదు రహీం! నిన్న డాక్టరువచ్చి చూచి మందులు యిచ్చారు. అది తీసుకోవడంవలన, యీరోజుకు జ్వరం తగ్గింది. కాని ఒక్క రోజులో చాలా నీరసించిపోయాను' అన్నది.

డ్రైవరు రహీం 'అయితే అమ్మ! యీరోజుకూడా సెలవు పెట్టండి' అన్నాడు.

రాధ ఫరవాలేదు! నడిచేంతశక్తి వుంది. అయినా యిక్కడవుండి నేను చేసేది ఏముంది చెప్పు. నాకు ఒంటరిగావుంటేను, నా ఆరోగ్యానికి మంచిదికాదు. ఏదేదో ఆలోచనలు వస్తూవుంటుంది. అని సెకండు వూరకవుండి, లోపలవుండే ఫైల్సు తీసుకవెళ్ళి కారులో వుంచు, త్వరగా వస్తాను' అని లోనికివెళ్ళింది.

డ్రైవరు అక్కడవుండే ఫైల్సు తీసుకొని కారుదగ్గరకు వెళ్ళాడు.

రాధ సీతాలుదగ్గరవెళ్ళి 'సీతాలు నేను ఆఫీసుకు వెళ్లొస్తాను. బాబు లేవగానే స్నానం, భోజనం అది చూడు. మధ్యాహ్నం నాకు కొద్దిగా భోజనం పంపు చాలు. నేను వచ్చేంతవరకు బాబు ఎక్కడకు వెళ్ళొద్దని చెప్పు. ఏదైనా కావాలంటేను చూడు' అని ఆదేశంయిచ్చి బయలుదేరింది.

రాధ కారులో కూర్చోగానే కారు ఆఫీసుకు బయలుదేరింది. రాధ మనసులో ఏవేవో పిచ్చిపిచ్చి ఆలోచనలు,

ఊహలు రాసాగింది. ఎందుకో యీ భగవంతుడు మానవులకు మనసు అనేది యిచ్చాడు. రవి బాపకు ఆశలు కలుగజేశాను. దానికి ఫలితం యీనాటివరకు అతను పెండ్లి చేసుకోక రాధనే మనసులో నిలుపుకొని, ఆరాధిస్తు తన జీవితాన్ని నడుపుకొస్తున్నాడు. రాధకు పెద్దలసమక్షంలో వైభవోపేతంగా పెండ్లి జరిగింది. ఫలితం భర్త విడాకులు కోరి తెగతెంపులు చేసుకొని, ఎక్కడికో వెళ్ళిపోయాడు. ఒక్కరోజు అరోగ్యం బాగులేకపోతే గోపిబాబు రాత్రంతా మేల్కొని సపర్యలుచేసి సహాయపడ్డాడు. తుదకు గోపికి కూడా ఏదైన చెడు తనవలన జరుగుతుందేమోనని భయపడసాగింది.

'భగవంతుడా! కల్లాకపటం తెలియని గోపిబాబుకు ఏబాధలు లేకుండా చూడు స్వామి' అని మనసులోనే ప్రార్థించ సాగింది.

డ్రైవరు రహీం కారు దోరుతెరచి 'అమ్మా! ఆపీసుకు వచ్చాము, అని అనడంతో రాధ యీలోకానికి వచ్చి, 'హుం....హూం' అంటూ దిగి ఆపీసులోనికి వెళ్ళింది.


అలాగ వెళుతూవుండగా అందరూ 'నమస్కారం మేడం, నమస్కారమమ్మా' అని చెప్తూవుంటేనూ అందరికి నమస్కరిస్తూ నేరుగా తన రూములోనికివెళ్ళి సీటులో కూర్చొన్నది. ఆమెవెనక డ్రైవరు రహీం ఫైల్సు టేబిలు మీదవుంచి వెళ్ళిపోయాడు.

అసిస్టెంటు మేనేజరు పరమశివం దోరుతెరచుకొని లోనకి వచ్చారు. అతనివెనక యింకా ఆపీసులో పనిచేసే చాలామంది లోనికి వచ్చారు.

పరమశివం 'మీకు ఆరోగ్యం బాగులేదని తెలిసి అందరు మీదగ్గరకు రావాలనుకొన్నారు. మరల మీకు యిబ్బంది పెట్టకూడదని రెస్టు యివ్వాలని ఆగిపోయారమ్మ. ఒకవేళ మీరు యీరోజు ఆపీసుకు రాకపోతే సాయంత్రం మీ యింటికి రావాలని అనుకున్నారు' అన్నాడు.

ఆమాటలు విన్నరాధ సంతోషంతో 'మీ అంతమంది మంచిమనసుగల, నాకు ఏనాడు భగవంతుడు ఏకష్టం వుంచడు. అయినా నేనూ మనిషినేకదా, నాకు ఆశలు, ఆశయాలు వుంటుంది. నా కుటుంబములోని బాధలు తలచి


ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజీ డీప్ వెల్



- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెశర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుండి అయినా సరే మా మోనోబ్లాకు. జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును ½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

——— వివరములకు ———

Grams : "NAIDUBROS" Phone : Office : 24997 Works : 22757

**THE EL-P-EM INDUSTRIALS**

393, Mettupalaym Road, (P.B. No. 1053) COIMBATORE-641 002.

**SALES BRANCHES :–**

**112, Zeera, Secunderabad - 3.**

**13/85, Jayachamarajendra Road, Bangalore - 2.**

**10, Municipal Market Building, Kokkalai, Trichur - 1.**

నందువలన, నాకు జ్వరంవచ్చి, లేవలేకపోయాను. అయినా పరవాలేదు. నీరసంమాత్రం వుంది ... అనసాగింది.

రాఘవరావు 'మా అందరిని తీర్చిదిద్దిన మంచివారు. మీకు ఒక కష్టంవస్తే అది మాదిలాగా వుందమ్మ! మీరు కలకాలం నిండుగా ఏ కష్టంలేకుండా వుండాలని మా అందరి కోరిక' అన్నాడు.

'జ్వరం తగ్గి, ఆరోగ్యంగా వున్నాను' అనడంతో అందరు గది వెలుపలకువచ్చి ఎవరిసీటులో వారు కూర్చొన్నారు.

రాధ ఎదురుసీటులోవున్న అసిస్టెంటు మేనేజరువైపు చూచి, 'ఆఫీసువిషయాలు ఏమిటంటి' అన్నది.

ఆమాటలకు పరమశివం 'మీరు చెప్పినప్రకారం గోపిబాబు స్టేటుమెంటు పూర్తి చేశాదమ్మా! స్టాకుకూడా గోడౌనులో చెక్ చేశాను. అందువలన నిన్ననే మన ఏజంట్లకు స్టాకు పంపమని చెప్పాను! మనం అనుకున్న ప్రకారం రెండురోజులకు ముందుగా గూడ్సులు ఏజంట్లకు చేరుతుంది. ఐకపోతే మన హెడ్డాపీసునుండి ముఖ్యమైన వుత్తరాలంటూ నిన్నటివరకు ఏది రాలేదు' అని చెప్పసాగాడు.

'మంచిదండి. మన ఆఫీసుకు త్వరలో ఆడిట్ చెకింగ్ వుందని తెలుసుకదా, వారివారి సీటులో పెండింగ్‌లేకుండా చూడండి' అంది.

ఇంతలో ప్యూను అటెండెన్సు రిజిష్టరు టేబిలుమీద వుంచాడు. రాధాదేవి తన పేరుదగ్గర సంతకంచేస్తూ, 'చూడండి! మన గోపిబాబు యింకా రాలేదనుకుంటాను. అతను కొంత ఆలస్యంగా రావచ్చును. ఒకవేళ రాకపోతే సెలవుమార్కు వేయండి, నాతో చెప్పాడు' అనగా పరమశివం 'అలాగే' అని లేచి వెళ్ళిపోయాడు.

రాధాదేవి సెలవు పెట్టడంవలన టేబుల్‌మీద ముఖ్యమైనటువంటి ఫైల్సు చాలా నిలిచిపోయింది. అవి అన్నింటిని జాగ్రత్తగాచూసి, సంతకాలుపెట్టి ఒకొక్కటిగా పంపసాగింది. అలాగ ఎంతసేపు వున్నదో కాలం తెలియకుండా పోసాగింది. 11.30 అయింది. 12.30, 1.30 కావస్తూ వుంది. అయినా రాధాదేవి తనపనిలో తాను లీనమైపోయింది.

ఎవరో ఒకరు టేబుల్‌మీద ఫైలుఒకటి వుంచుతూ, 'నమస్కారమమ్మా' అని అనగా, తలఎత్తి తన కండ్లతో తాను నమ్మలేకపోయింది.

'గోపి! ఎప్పుడు ఆఫీసుకు వచ్చావు. నిన్ను డిస్టబ్ చేయవద్దని సీతాలుతో మరి చెప్పివచ్చానే' అనడంతో.

'లేదమ్మగారు! నేనే మేల్కొన్నాను. మీగురించి అడగ్గా 9.30 గంటలకే ఆఫీసుకు వెళ్ళారని చెప్పారు. ఇప్పుడు ... మీ ఆరోగ్యం ఎలా వుందమ్మా' అన్నాడు.


మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పనివారులచే తయారు చేస్తున్నాము.

మల్లిస్సేరి బీడీలు

అత్యుత్తమమైనదని లక్షలాది ప్రజలు వాడుతున్నారు.




Grams: "Mallisseri" Phone: 24031

**Mallisseri Beedi Works**

**SULLIVAN STREET, COIMBATORE - 641 001.**

'గోపీ! నీకు నాకు ఏనాటి బంధమోగాని, యీజన్మలో యిలావచ్చి, లేవలేని నన్ను నీ సేవతో, నాకు క్రొత్తజీవితాన్ని ప్రసాదించావు. లేకపోతే నన్ను ఎవరు చూచేవారు' అన్నది బాధగా.

'అలా అనకండి! నిజానికి ఒక్కసారైనా మిమ్మల్ని చూడలేకపోవడంతో ఏదో అందరాని అనుభూతి కలిగిందమ్మా! సాటిమానవునిగా మిమ్మల్ని కాపాడుకోగలిగాను. ఆ ఆనందమే యీ జీవితానికి చాలు. అని కన్నీళ్ళను ఆపుకోడానికి ప్రక్కకు తిరిగాడు.

ఇంతలో ప్యూను యింటినుండివచ్చిన కేరియరు ఎదురుగావుండే టేబుల్ మీదవుంచి వెళ్లిపోయాడు.

రాధాదేవి ఫైల్సు చూస్తూ. 'గోపి, భోజనం చేశావా' అన్నది.

సందేహిస్తూ 'చేశానని' తల వూపాడు.

రాధ సందేహంతో 'నీవాలకమే చెప్తుంది, నీవు భోజనం చెయ్యలేదని. రా భోజనం చేదువు' అన్నది.

ఆరోజు మధ్యాహ్నము లంచ్ తర్వాత తన సీటులో కూర్చొని యథావిధిగా ఫైల్సుచూస్తూ వుండసాగింది. ఇంతలో డిస్పాచ్ క్లర్కు వచ్చి-

'అమ్మగారూ. మీపేరున ఒక రిజిష్టరుకవరు వచ్చిందమ్మా' అని చేతికియిచ్చి, సంతకము తీసుకొని వెళ్ళిపోయాడు. ఆ కవరును చూడగా హెడ్డాఫీసు బొంబాయి నుండి వచ్చిందని. యిట్టె గ్రహించింది; రాధ. అయినా ఎందుకు పేరుపెట్టి పర్సనల్ కవరుగా పంపారు' అని ఆలోచిస్తూ కవరును చింపి. అందుండే కాగితాన్ని తీసి చదవసాగింది.

రెండునిముషాల్లో అందుండే మేటరును చదివి, అలాగే చాలాసేపు ఆ కాగితాన్నే చూస్తూ వుండిపోయింది. మనసులోనే, 'న్యాయం, ధర్మం, కష్టానికి తగినంత ఫలితం ఎదురుచూడడం తప్పా? ప్రతిజీవియు. తాను ఏదో ఒకటి సాధించాలని, మంచిపేరు తెచ్చుకోవాలని భావించడం తప్పా? కంపెనీలో కొన్ని చీడపురుగులను ఏటి, మిగత వారితో కలియకుండా. దూరంగా వుంచడం తప్పా? ఎందుకు?........యీ మానవులు మంచి చెడు ఆలోచించలేకపోతారు?

'రవిబావ! నేను యీ మానవులమధ్య చేరి, సుడిగాలిలోని దీపంలాగా రెపరెప లాడిపోతున్నాను. ఓడిపోయాను బావ! ఓడిపోయాను. ఏదో నాజీవితంలో ఒక మంచి





**Santhi Diamonds**

**Prop: B. K. N. Kannan**

**37, Big Sowrastra Street,**

**TIRUCHIRAPALLI - 620 008.**

మేము అత్యుత్తమమైన ఒర్లీన్ స్టార్ డబుల్ కటింగ్
సాంతిస్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్ని చ్చేరీతిగా
తయారిస్తున్నాము.

**రసాయనిక వజ్రాలను తయారించుటలో**
**మా దొక ప్రత్యేకత.**

మా ప్రత్యేక తయారింపులు : :
♦ 100% ఫైన్ ♦ పాయల్ ఫైన్
♦ జిప్పీ ఫైన్ ♦ మైసన్ ఫైన్
♦ రాకెట్ ఇంటర్‌లాక్
Phone: 22016
R. K. S. Knittings
43, Cauvery St, TIRUPUR - 638 602.
R.K.S. KNITTINGS TIRUPUR
Regd. No. 342215

కార్యాలు చేయాలని, మానవులకు, నాసహాయం లేదన కుండా పంచియివ్వాలని కలలు కన్నాను. ఆ కలలన్ని యీ మగవాళ్ళముందర అబలనైన నాజీవితంలో ఫలించలేక పోయింది' అని మనసులోనే కుమిలి, ఏడ్వసాగింది.

ఇంతలో టెలిఫోను మ్రోగడంవలన, ఆ కాగితాన్ని టేబులుమీదవుంచి, చేతిరుమాలులో కన్నీళ్ళు తుడుచుకొని, టెలిఫోనుతీసుకొని 'హల్లో, రాధాదేవి స్పీకింగ్!' అన్నది.

అవతలకంఠం అవహేళనగా 'ఏమండి రాధాదేవిగారు; హెడ్డాఫీసునుండి కాగితం వచ్చింది చూశారా? మీరు నాకు తెలియజేయకుండా, నాతో సంప్రదించకుండా, నా అల్లుడని కూడా చూడకుండా, భాస్కర్‌ని సస్పెండ్ చేయడానికి మీకు ఎంతధైర్యం. ఈనెల 26 వ తేదీన అన్ని ఆఫీసుల మేనేజింగ్ డైరక్టర్స్ కాన్ఫరెన్స్ వున్నది. ఆ సమయంలో మీరు భాస్కర్‌గురించి ఏమి సంజాయిషీ యిస్తారో, లేక వుద్యోగాన్నేవదలి, మీరే పోతారో ఆలోచించుకోండి.

ఆమాటలు వింటూవుంటే రాధాదేవి ముఖం ఎఱ్ఱబారింది: కోపంతో పొంగి ఆవేశం వస్తూవుంటేను, అన్నింటిని లోపలనే దిగమింగుకొంటూ, సార్! మీరు పెద్దవారు. మంచిఏదో, చెడుఏదో అన్నీ తెలిసినవారు. మీరు యీ ఆఫీసుకు డైరెక్టరు అయితేనూ. అన్యాయం ఆఫీసులో జరుగుతూవుంటే, చూస్తూ వూరుకోవాలా? మీరే చెప్పండి. పదిమందిలో భాస్కర్ గర్వంతో, మీ అండను చూచుకొని, అనరానిమాటలు అంటూవుంటే నాపదవిని, యీ ఆఫీసు గౌరవమర్యాదలు కాపాడడానికి సస్పెండ్ చేశాను.

నామనసుకు ఏది న్యాయమనితోస్తే, అలా చేస్తానేగాని. తప్పు చేసినదాన్నిలాగా తలవంచను, ఆ వచ్చేడైరక్టర్లు మీ మాటలు, నామాటలు విని, వారే న్యాయం నిర్ణయించనివ్వండి' అని గభాలున అవతలకంఠం మాట్లాడడానికి అవకాశం మివ్వకుండా కోపంతో రిసీవరును ఫోనుమీద వుంచింది.

తనకోపాన్ని చల్లార్చుకోడానికి, బాధగా టేబులుమీద వున్న నీళ్ళగ్లాసుమూత ప్రక్కనవుంచి, నీళ్ళు తీసుకొని గబగబాత్రాగి మనసును తేలిక చేసుకొన్నది రాధ.

'భాస్కర్! నీవు, ఎంత గొప్పవాడివైనంతమాత్రాన, నన్ను చులకనగా మాట్లాడుతావా? హుం ...నా జీవితంలో ఓటమి అనేది ఎరుగనిదాన్ని. నా ప్రాణాన్నిఅయినా వదలుకొంటానేగాని, నా మనసుకుతోచింది చేసేతీరుతాను. అన్యాయంగా ఎన్నడూ చేయను, చేయబోను' అని మనసులోనే పోట్లాడుకొంటూ, విచారించసాగింది.

'అమ్మా రాధ! అమ్మా రాధమ్మా!' అని ఎవరో పిలుస్తూవుంటే, యథాస్థితికివచ్చి, ఎదురుగావుండే రాఘవరావును చూచి, 'మీరా బాబాయి! కూర్చోండి' అని టేబుల్‌మీద ఖాళీగ్లాసును వుంచింది రాధ.

'ఏమిటమ్మా! నీలో ఏదేదో మాట్లాడుకుంటున్నావు' అని అంటూ ఎదురుగావుండే కుర్చీలో కూర్చొన్నాడు.

రాధ టేబుల్‌మీదవున్న కాగితాన్ని అందించింది. 'బాబాయి! నాజీవితంలో చీమకుకూడా అపకారం చేసి ఎరుగను. నామనసుకు ఏది మంచిదనితెలిస్తే అది చేస్తాను. కాని.... కాని.... నన్నుమాత్రం ఎవ్వరు అర్థం చేసుకోరు. మనసు, మనసులు, అర్థంచేసుకోని యీ మనుష్యులమధ్య ఎందుకు వుండాలి' అని రెండుసెకండ్లు వూరుకొని__


'అందుకే యీవుద్యోగంలో ఎక్కువరోజులు వుంటాననటానికి నాకే సందేహంగా వుంది' అన్నది.

రాఘవరావు కాగితాన్ని చివరిదాకా చదివి 'అమ్మా! తొందరపడి ఏ నిర్ణయాన్ని తీసుకోవద్దమ్మా! ఎందుకంటే

A REVOLUTION IN
MACHINE WASHING!

INDIA'S FIRST
AGITATOR TYPE
Laundromat

SANGEETHA



0 As safe as hand washing
0 No water seal
0 Foreign Technology
0 Guaranteed for 5 years
0 Engineered for performance
0 Designed for Elegance

EMPIRE INDUSTRIES
Dr. Nanjappa Road,
COIMBATORE - 641 018.

యీ ఆఫీసు మీరు వచ్చినప్పటినుండి, ఒక త్రాటిమీదుగా నడుస్తుంది కష్టపడేవాళ్లెవరో, చెడ్డవాళ్ళెవరో మీరు తెలిసి మెలుగుచున్నారు. ఈ ఆఫీసు లాభాలుకూడా మీ రాకతర్వాత మరింత, మరింత పెరిగింది. అందరికి ఏది కావాలన్నా, వారి పనితీరునుచూచి, సహాయం చేస్తున్నారు' అన్నాడు.

రాధ తలను కుర్చీకి ఆనించి, బాధతో 'మీకు తెలియదండి బాబాయిగారు! కొందరు చెప్పుడుమాటలు వినేవారికి, మంచి చెడులు తెలియవు. నాజీవితమే సుడిగాలిలోని దీపం లాగ అయిపోయింది. ఎన్నడూ సుఖమనేది ఎరుగను. తండ్రిని పోగొట్టుకొన్నాను. కట్టుకున్నభర్తకు లోకువై, పురుగులా నన్ను చూచారు. నన్నేతలుచుకుని, తన హృదయాల్లో నన్ను ఎల్లప్పుడూ ఆరాధించే రవిభావకు తీరని ద్రోహం చేశాను. ఫలితం, అతనూ యీనాటివరకు వివాహం చేసుకోలేదు.

ఆఫీసులోనూ, నన్ను, నామనసును గ్రహించేశక్తి ఎవరికీ లేదు. తుదకు డైరెక్టర్లకూ తక్కువైపోయాను. ఇలాచేస్తూ ఎందుకు జీవించాలి చెప్పండి. ఎందుకు యీ ఆఫీసులో వుండాలి' అని క్రోధంగా చెప్తూవుంటే రాఘవరావు ఏమీ చెప్పలేకపోయాడు. ఖాళీగ్లాసులో చల్లని మంచి నీళ్ళు తీసుకవచ్చి 'ఇది తీసుకోమ్మా' అని అందించాడు.

రాధ కన్నీళ్ళు తుడుచుకుంటూ గ్లాసునీళ్ళు 'గడగడ' త్రాగి ఖాళీగ్లాసును టేబుల్‌మీదవుంచి మనసును తేలిక పరచుకొన్నది.

'జరిగింది, 26 వ తేది డైరక్టర్లకు చెప్పుతాము. వారికి మాత్రం ఆలోచనాశక్తి లేదా? వారే న్యాయం నిర్ణయిస్తారు. కాని....కాని....యీ ఆఫీసు శ్రేయోభిలాషిగా, మిమ్మల్ని కోరేది ఒక్కటే. దయచేసి ఎటువంటినిర్ణయాన్ని తీసుకోవద్దని కోరుతున్నాను' అని దీనంగా అర్థించాడు రాఘవరావు.

రాధాదేవి మనసును ఒకవిధంగా కుదుటపరచుకొని, 'అలాగే' అని తల వూపింది. రాఘవరావు తాను తెచ్చిన ఫైలును రాధాదేవి ముందరవుంచి, 'మన ఏజంట్లకు సరకులు డెలివరి అయినట్లు లెటరు పంపాలి. యిందులోని కాగితాలలో మీరు సంతకంవేస్తే పంపిస్తాను' అన్నాడు.

రాధాదేవి ఫైలులోని కాగితాల్నిచదివి సంతకం చేసింది. అతను ఫైలుతీసుకొని రూమునుండి బయటకు వచ్చాడు. డ్రైవరు రహీమ్ లోనికివస్తూ 'నమస్కారం అమ్మగారు' అన్నాడు.

రాధ అతనిఎదుట తనబాధలు తెలియజేయనీయక 'ఏమిటి రహీం!' అని ఫైల్సు చూస్తూ అన్నది.

'అమ్మగారు! మాకు పండుగ వస్తుందమ్మ! పండుగకు నాకూతురు, అల్లుడు వస్తున్నారమ్మ. అడ్వాంసు 500 రూపాయలు పెట్టాను. మీరు పాస్‌చేస్తే బాగుండును' అని మెల్లిగా అన్నాడు.

రాధ 'ఏది అడ్వాన్సు అప్లికేషన్' అన్నది. రహీం అప్లికేషన్ ముందర వుంచాడు. ఆ కాగితాన్ని పరిశీలించి, సంతకంచేస్తూ, 'కేషియర్ని అడిగి డబ్బులు తీసుకోండి' అని ఆ కాగితాన్ని అందించింది. డ్రైవరు రహీం 'వస్తానమ్మా!' అని నమస్కరించి వెళ్ళాడు.

ఆరోజు సాయంకాలము 5 గంటలు కావడంవలన అందరు వెళ్లిపోయారు. గోపిబాబు ఆఫీసుపనులు వుండబట్టి చాలాసేపువరకు వుండి పని పూర్తిచేసి యింటికి బయలుదేరాడు.

ఇంతలో డ్రైవరు రహీం, రాధాదేవి గదిలోనికివెళ్ళి, కొన్నిఫైల్సు, ఫ్లాస్కు, మిగతవస్తువులు తీసుకవచ్చి కారులో వుంచాడు. రాధాదేవి తనవాచిని చూసుకోగా 6 గంటలు చూపించసాగింది. సీటులోనుంచిలేచి కారుదగ్గరకు వచ్చింది. ఇంతలో గోపి అటు రావడంవలన 'బాబు!

యింటికేకదా వెళ్ళేది. దారిలో డ్రాప్ చేస్తాను. కారులో కూర్చో' అన్నది.

డ్రైవరు వెనుకసీటుకారు తెరచివుంచడంవలన సీటులో కూర్చొన్నది రాధాదేవి. గోపిబాబు ఏమి మాట్లాడకుండా డ్రైవరు ప్రక్కసీటులో కూర్చొన్నాడు.

కారు బయలుదేరింది. విశాఖపట్నం వీధిలో జాగ్రత్తగా నడుపసాగాడు రహీం. సాయంకాలసమయం కావడంవలన వీధుల్లో రద్దీ ఎక్కువగా వుండసాగింది,

కారులో ఎవరు మాట్లాడడంలేదు. గోపిబాబు సంకోచిస్తూ మెల్లగా 'అమ్మా! మీరు ఏమీ అనుకోకపోతే ఒకటి అడగాలని వుంది' అన్నాడు.

'ఏమిటది' అన్నది రాధాదేవి.

'మీరు పెద్దవారు. మీకన్న చిన్నవాణ్ణి. మీకు అంతగా చెప్పేంతటి వాణ్ణికాను. ఏది మంచిదని మీకు బాగా తెలుసు. మీరు త్వరలో యీ వుద్యోగాన్నివదలి వెళ్ళిపోతారని విన్నాను. నిజమేనా' అన్నాడు.

ఆమాటలు విన్నవెంటనే డ్రైవరు రహీం కారును సడన్‌గా బ్రేకువేసి నిలిపివేశాడు. రాధాదేవి ఆతురతతో 'ఏమిటి రహీమ్ ఏమైంది' అన్నది.

రహీం కుడిభాగం గుండెను చేత్తో పట్టుకొని బాధగా 'గుండె నొప్పిగా వుందమ్మ' అన్నాడు.

రాధాదేవి బాధతో గబగబ ఫ్లాస్కులోని హార్లిక్స్‌ను గ్లాసులో పోసియిస్తూ 'యిది త్రాగు రహీం కొద్దిగా తగ్గుతుంది' అన్నది.

రహీం త్రాగుతూవుండగా రాధాదేవి తనకు తెలియకుండా రహీం గుండెను మెల్లగా రుద్దసాగింది.

'డాక్టరుదగ్గరకు పోదాంపదం' అనగా, రహీం ఖాళీ గ్లాసు యిస్తూ, 'అప్పుడప్పుడు వచ్చేదిఅమ్మ, తగ్గిపోతుంది' అన్నాడు.

రెండునిముషాలు తర్వాత రహీం 'మీరు ఎంతటి వారమ్మ. సాటిమానవులకు సహాయం చేయాలనేగుణం. ఎంతమందికి వస్తుంది అమ్మగారు. ఇంతటి మంచిమనసు గల మీరు మమ్మల్నివదలి వెళ్ళడానికి మనసు ఎలావచ్చింది చెప్పమ్మా' అని ప్రాధేయపూర్వకంగా అడిగాడు.

రాధాదేవి ఏమీ బదులు చెప్పలేక మౌనంగా వుండిపోయింది. రహీం, 'అమ్మగారు! నాకు గుండెనొప్పి వుందని డాక్టర్లు అన్నారు. కాని గోపిబాబు చెప్పగా విని బాధతో యీనొప్పి వచ్చింది' అని కారు స్టార్ట్‌చేసి కదిలించాడు.

కొంతదూరం వెళ్ళినతర్వాత గోపి కారును ఆపి కారు దిగి 'అమ్మా! మాయిల్లు వచ్చింది వస్తాను' అన్నాడు.

రాధ 'బాబు! రేపువుదయం యింటికి వస్తావా?' అన్నది.

'అలాగే!' అని తలవూపాడు, కారు బయలుదేరింది. గోపి కారు వెళ్ళినవైపే చూస్తూ వుండిపోయాడు.

(ఇంకా వుంది.)


ఏజెంట్లు కావలెను

మా ఫాక్టరీలో తయారయ్యే నూలు మరియు పట్టు జమఖానాలు, బెడ్‌షీట్లు మరియు చీరెల్కు మొదలైన వాటికి ఏజెన్సీ తీసుకుని కమిషన్ రూపేణ ఎక్కువ డబ్బు సంపాదించండి.

: వివరములకు :

J. P. M. Textiles,

P. B. No. 60 : : BHAVANI - 638 301.